క్లుప్తంగా

ఆలయ ఈఓల బదిలీ


ఈఓ చాగంటి సురేష్ నాయుడు


ఈవో మోకా అరుణ్ కుమార్

భీమవరం(ప్రకాశం చౌక్)/కాళ్ల: భీమవరంలోని పంచారామ క్షేత్రం శ్రీఉమాసోమేశ్వర జనార్దనస్వామి వారి దేవస్థానం ఈఓ మోకా అరుణ్‌కుమార్, కాళ్ల మండలం కాళ్లకూరులోని శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ఈఓ చాగంటి సురేష్‌నాయుడులను పరస్పరం బదిలీ చేస్తూ దేవదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం కాళ్లకూరు దేవస్థానం ఈఓగా మోకా అరుణ్‌కుమార్, భీమవరం పంచారామక్షేత్రం దేవస్థానం ఈఓగా చాగంటి సురేష్‌నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు.

గ్రామాల అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం


గ్రావెల్ రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాగరాజు

కాళ్ల: గ్రామాలను అభివృద్ధి చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని బొండాడ సర్పంచ్ మన్నే వరలక్ష్మి నాగరాజు అన్నారు. బొండాడలో హరిచంద్రపురం ప్రాంతంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణం పనులను గురువారం చేపట్టారు. రూ.2.50 లక్షలతో హరిచంద్రపురం లింకు రోడ్డు 100 మీటర్ల మేర పనులు చేస్తున్నట్లు ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నే నాగరాజు స్పష్టం చేశారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల 20 కుటుంబాలకు మేలు జరుగుతుందని చెప్పారు. వైస్ ఎంపీపీ మన్నె శ్రీనివాస్, మందపాటి రామకృష్ణ, వనుమల ఆంజనేయులు, పెనుమత్స రంగరాజు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ ఆలయంలో చండీహోమం


శ్రీమావుళ్ళ ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని శ్రీమావుళ్లమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, ఆలయ వేద పండితులు కలిసి సంప్రదాయబద్ధంగా చండీ హోమం నిర్వహించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్‌లో నమోదైన రైతుల నుంచే ధాన్యం కొనుగోళ్లు

ఆకివీడు: రైతు భరోసా కేంద్రాలలో ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు సూచించారు. స్థానిక మండల పరిషత్ హాలులో గురువారం ధాన్యం కొనుగోలుపై కస్టోడియన్, ఆర్బీకే ఇన్‌చార్జిలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, డీఈఓలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారులు నవీన్ కుమార్, మల్లమ్మ మాట్లాడుతూ ఆర్బీకేల్లో ఉన్న జాబితా ప్రకారమే ధాన్యం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. తేమ శాతం 17కు మించకూడదని తెలిపారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలను తీసుకోవాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీకర్, ఏఓ ప్రియాంక, ఏడీఏ కేఎస్ఎస్ శ్రీనివాసరావు, బ్యాంక్ మేనేజర్లు, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

ఆకివీడు: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి డీవీ.రమణ చెప్పారు. మండలంలోని పరీక్షా కేంద్రాల్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు. ఏ విధమైన మాస్ కాపీయింగ్ జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏ విధమైన అపోహల్ని విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మవద్దన్నారు. మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో 862 మంది విద్యార్థులకు గానూ హిందీ పరీక్షకు 848 మంది హాజరుకాగా 14 మంది గైర్హాజరయ్యారు.

కాళ్లలో ఐదుగురు గైర్హాజరు

కాళ్ల: మండలంలో పదో తరగతి పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని కాళ్ల, కోపల్లె, కలవపూడి, ఏలూరుపాడు జడ్పీ హైస్కూల్లోని పరీక్ష కేంద్రాల్లో గురువారం హిందీ పరీక్షను 665 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 660 మంది హాజరయ్యారని, ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి ఎ.రవీంద్ర చెప్పారు. అన్ని కేంద్రాల్లోనూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

జగన్ పాలనలో ఇంటి వద్దకే వైద్యం

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- పలుచోట్ల ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం


వైద్య శిబిరంలో బీపీ పరీక్ష చేయించుకుంటున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించడమే కాకుండా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వైద్యం అందుతోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బొండాడపేట సబ్ సెంటర్లో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని గురువారం పీవీఎల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య సదుపాయాలు అందించి ఉచితంగా మందులు పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రతి పేదవాడికి వైద్యం వారి చెంతకే అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చారన్నారు. వైద్య సేవలో కొత్త ఒరవడిని తీసుకువచ్చారని కొనియాడారు. గత పాలకులు ఎప్పుడైనా ఇటువంటి విధంగా పేద ప్రజల కోసం ఆలోచించారా అనే విషయాన్ని తెలుసుకోవాలని ప్రజలను కోరారు. ప్రతి పేదవాడికి కార్పొరేషన్ వైద్యం అందించాలన్నదే జగన్ లక్ష్యం అన్నారు. మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు విస్తరించాలని ఆలోచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, సర్పంచ్ గోళ్ల సత్యనారాయణ, సొసైటీల చైర్మన్లు వేగేశ్న జయరామకృష్ణంరాజు, పెనుమత్స ప్రసాదరాజు, కాళ్ల సర్పంచ్ బందా విజయ, కాళ్ల, ఉండి మండల పార్టీ కన్వీనర్లు గణేశ్న రాంబాబు, పెనుమత్స ఆంజనేయరాజు, సాగిరాజు హరివర్మ, వేగేశ్న నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, డాక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఇంటివద్దే వైద్యంతో ఆరోగ్యానికి భరోసా

ఆకివీడు: ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటేనే భయపడే రోగులకు నేడు ప్రభుత్వ వైద్యులు ఇంటి వద్దకు వచ్చి వైద్యం అందజేసే పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు అన్నారు. చినమిల్లిపాడులో సచివాలయం వద్ద ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని గురువారం జెడ్పీటీసీ సభ్యులు వేగేశ్న వెంకట్రాజు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అంతంతమాత్రంగా అందేదని, మందులు పేదలకు దక్కేవి కాదన్నారు. ఆ స్థితి నుంచి రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు క్యూ కట్టేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభివృద్ధి చేశారని పీవీఎల్ చెప్పారు. పేదలకు వైద్యం మరింత చేరువయ్యేలా ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటు చేశారన్నారు. 104 వాహనంతో పాటు ఫ్యామిలీ వైద్యులు గ్రామంలోకి వెళ్లి సాధారణ వైద్యంతో పాటు, ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహిస్తారని చెప్పారు. మంచం పట్టిన వృద్ధులు, దీర్ఘవ్యాధిగ్రస్తులకు ఇంటికి వెళ్లి వైద్యం అందజేస్తారన్నారు. యండగండి శ్రీను మాట్లాడుతూ ఆరోగ్యానికి భరోసా నిస్తూ ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఎంపీపీ కఠారి జయలక్ష్మీ మాట్లాడుతూ వైద్యం, ఆరోగ్యానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. పెదకాపవరం పీహెచ్‌సీ వైద్యులు మెహరున్నీసా బేగం, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గురుదాసు సీత, బాలాజీ, ఎంపీటీసీ బొడ్డపల్లి రోహిణీ, పాలినాటి వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ తంగి పుష్కరరావు, సొసైటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ పాల్గొన్నారు.

ప్రజారోగ్యం, సంక్షేమంపై అత్యంత శ్రద్ధ

ఉండి: ప్రజారోగ్యం, సంక్షేమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత శ్రద్ధ చూపుతున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం మహదేవపట్నంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, గ్రామ ఉప సర్పంచ్ ముదునూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో 104 సేవలను పీవీఎల్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు కూడా 104 అంబులెన్సుల సేవలు అందిస్తూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ఎప్పటికప్పుడు కనిపెట్టుకుని ఉంటారన్నారు. దీర్ఘకాలిక రోగాలకు సరైన చికిత్స అందిస్తారన్నారు. 104 సేవల ద్వారా గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా గర్భిణులు, రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యులు రణస్తుల కనకదుర్గ, ఉప సర్పంచ్ ముదునూరి సుబ్బరాజు, రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైస్ ఎంపీపీ గుత్తుల కనకమహాలక్ష్మీ, రణస్తుల మహంకాళి, కడలి శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యులు బెన్నీసామ్యూల్, నరసరాజు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: కొణితివాడ పీహెచ్‌సీ పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని గురువారం మడుగు పోలవరం, గవరపాలెంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు (బాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. విద్య, వైద్యం తదితర అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని సైతం ప్రజల ముంగిటకు తీసుకున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలుస్తామని భరోసాని ఇవ్వడం ఆనందదాయకమన్నారు. పార్టీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, గొలగాని సత్యనారాయణ, పీహెచ్‌సీ వైద్యులు లక్ష్మి అలేఖ్య, క్రాంతి కుమార్, బిసెట్టి లక్ష్మి, బీసెట్ కోటేశ్వరరావు, కార్మూరి కుమార్, బోనం నాగ పరమేశ్వరరావు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ప్రజలకు మేలు

పాలకోడేరు: ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమంతో ప్రజలకు మేలైన వైద్యం అందుతుందని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు అన్నారు. కుముదవల్లిలో గురువారం పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ స్వర్ణ నిరంజని ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణంరాజు అధ్యక్షతన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. కొన్ని నెలలుగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం వైద్య సిబ్బందితో ఆయా గ్రామాల్లో ట్రయల్ రన్ గా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇదే కార్యక్రమాన్ని గురువారం ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఈ క్యాంప్‌ను పాలకోడేరు ఎంపీపీ సత్యనారాయణరాజు ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రజల చెంతకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. నెలకు రెండుసార్లు గ్రామంలోనే వైద్యులు ఉంటూ వారికి అన్ని రకాల వైద్యం అందిస్తూనే ఉచితంగా మందులు అందిస్తారన్నారు. డాక్టర్ స్వర్ణ నిరంజని మాట్లాడుతూ దీనిలో రోగులకు రక్తపరీక్షతో పాటు బీపీ, గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. సర్పంచ్ వంశీకృష్ణంరాజు, సీహెచ్‌ఓ సత్యనారాయణ, పీహెచ్ఎన్ కుమారి, సూపర్‌వైజర్లు శంకర్, శ్రీనివాస్, నాగమణి, ఎంఎల్‌హెచ్ పీలు లలిత, మహాలక్ష్మి, రమోలా, ఏఎస్ఎం హేమలత వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


చినమిల్లిపాడులో ఫ్యామిలీ వైద్య కేంద్రాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ శ్రీను, చిత్రంలో పీవీఎల్


మహదేవపట్నంలో 104 వాహన సేవలు ప్రారంభిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు


కొణితివాడలో ఫ్యామిలీ ఫిజీషియన్‌ను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు


కుముదవల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్‌ను ప్రారంభించిన ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి


మాదివాడ సమావేశంలో మాట్లాడుతున్న జామి హైమావతి

ఆకివీడు: వైఎస్సార్‌సీపీ గృహసారథులు విజయ రథసారథులుగా పనిచేసి సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసే వరకూ కృషి చేయాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని ఐదు సచివాలయాల గృహసారథులతో ఆయా ప్రాంతాల్లో గురువారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలతో ప్రజలు ఎంతో లబ్ధి పొందారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ లబ్ధి పొందిన ప్రజలతో పాటు, అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ పార్టీ ఇచ్చిన ఆదేశాల్ని అమలుజేయాలన్నారు. లబ్ధి పొందిన ప్రజలు పార్టీ పట్ల అనుసరిస్తున్న తీరును గుర్తించాలన్నారు. పథకాల్ని తెలియజేసి, లబ్ధిపొందుతున్నదీ లేనిదీ తెలుసుకోవాలన్నారు. గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని చెప్పారు. గృహసారథుల కన్వీనర్ పుప్పాల పండు మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమ విధి విధానాల్ని తెలియజేశారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైస్ చైర్మన్ వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, శిరపు శ్రీనివాస్, అంబటి రమేష్, మోరా జ్యోతి, శ్రీహరి, మన్నే పోతరాజు, మోటుపల్లి రాజు, గుండా సుందరరామనాయుడు, అందే రాజబాబు, కుంచాడ బాబ్జీ, తిప్పా దుర్గా భవానీ, కౌన్సిలర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పిస్తాం


గొల్లలకోడేరులో చెరువును పరిశీలిస్తున్న డ్వామా పీడీ టీవీ రాజేశ్వరరావు

పాలకోడేరు: ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పించేందుకు కృషి చేస్తున్నామని డ్వామా పీడీ టీవీ రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం గొల్లలకోడేరు, గరగపర్రు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. గరగపర్రులో ఉపాధి హామీ పథకంలో పనులు చేసే కూలీల వద్దకు వెళ్లారు. అయితే కొంత మంది కూలీలు పని చేస్తున్నట్లు మస్తరు వేశారు. కానీ అక్కడ ఎలాంటి పనులు జరగకపోవడం, కూలీలు లేకపోవడం గమనించారు. వాళ్లందరూ అప్పుడే టీ తాగేందుకు బయటకు వెళ్లారని ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పినా పీడీ అసంతృప్తి వ్యక్తం చేసి, వాళ్లందరికీ ఆబ్సెంట్ వేశారు. ఇలాంటివి మరలా జరిగితే సహించేది లేదని, సమయం ప్రకారం పనిచేయాల్సిందేనని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గొల్లలకోడేరులో అమృత్ సరోవర్ పథకంలో ఎంపికైన చెరువును పరిశీలించి త్వరలోనే పనులు మొదలు పెడతామని చెప్పారు. ఈయన వెంట పిల్లి చిట్టి జయబాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

కలిగొట్ల వంతెన పనులకు మోక్షం


కలిగొట్ల వంతెన పనులను పునఃప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: కలిగొట్ల గ్రామస్తులను ఎప్పటి నుంచో వేధిస్తున్న వెంకయ్య వయ్యేరు కాలువపై వంతెన సమస్య డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సహకారంతో పరిష్కారమైంది. వెంకయ్యవయ్యేరు కాలువపై క్రొవ్విడి గ్రామానికి రాకపోకల కొరకు గతంలో ఈ వంతెన నిర్మాణం ప్రారంభించినా అనివార్య కారణాల వల్ల నిర్మాణం నిలిచిపోయింది. అయితే గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పీవీఎల్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లడంతో వంతెన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. గురువారం గ్రామంలో వంతెన నిర్మాణ పనుల పునఃప్రారంభిస్తూ పీవీఎల్ కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనన్నారు. రైతులు, సామాన్యులు సమస్యలు ఎదుర్కొంటుంటే తమ దృష్టికి రాగానే వెంటనే వాటిని పరిష్కరించాలనేది ముఖ్యమంత్రి ఆదేశమన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చింతలపాటి వెంకటరామరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు చింతలపాటి రఘు, చింతలపాటి సీతారామరాజు, చింతలపాటి ఆంజనేయరాజు, శ్రీహరిరాజు, శివరామరాజు, ఎంపీటీసీ రుద్రరాజు సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం


భీమవరంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

భీమవరం(ప్రకాశం చౌక్): మహిళల్లో ఆరోగ్య సమస్యల గుర్తించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయ కల్యాణ మండపంలో భీమవరం ఆబ్స్టెట్రిక్స్ గైనిక్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కొయ్యే మోషేన్‌రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరంలో మహిళలకు క్యాన్సర్ పరీక్షల కోసం ఈ శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. డీఆర్వో కె.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం మంచి కార్యక్రమన్నారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకుని క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డాక్టర్ పద్మావతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వివేజ్ ఫౌండేషన్ సేవా సంస్థను ప్రారంభించారు. సంస్థ సెక్రటరీ డాక్టర్ జి.సుజియశ్రీ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సుంకర నరసవాణి, డాక్టర్లు రమ్య, రామలక్ష్మి, కవిత, కృష్ణకుమారి, గ్రంధి వెంకట్రావు, గ్రంధి సురేష్, గ్రంధి స్వప్న పాల్గొన్నారు.

హరికథ సప్తాహ మహోత్సవాలు ప్రారంభం

భీమవరం (ప్రకాశంచౌక్): అంతరించిపోతున్న ప్రాచీన కళలు పునరుద్ధరించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, హరికథ పురాతన కళ అని ఆర్డీవో దాసి రాజు అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో హరికథ సప్తాహ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యండమూరి శిఖామణి (రామచంద్రపురం) నిర్వహించిన శ్రీరామ జననం హరికథ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఆర్డీవోను సత్కరించారు. కార్యక్రమంలో బొమ్మిడి నారాయణరావు, వబిలిశెట్టి కనకరాజు, చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి, కె.సుబ్బారావు, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, కె.శిరీష, పోతయ్య, కొండ్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి రిమాండ్

ఆకివీడు: స్థానిక పువ్వాడ శేషయ్య వీధిలో నివసిస్తున్న పాల విక్రమ్‌పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులను గురువారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ కే.రాజారెడ్డి చెప్పారు. దాడి చేసిన సంఘటనలో నక్కా మహేష్, హంసపరుగుల నాగభూషణంలను భీమవరంలోని పీజేసీజే కోర్టులో హాజరుపరచామని చెప్పారు. అదే విధంగా కుప్పనపూడి గ్రామ శివారు శివపార్వతీపురానికి చెందిన తాళ్లూరి నాగదివ్య ఆత్మహత్య కేసులో ఆమె భర్త నరేష్‌ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించారని ఎస్‌ఐ తెలిపారు.

దౌర్జన్యంపై కేసు నమోదు

స్థానిక అయిభీమవరం రోడ్డులో రెండు షాపులు అద్దెకు ఇవ్వనందుకు తోట బాబి అనే వ్యక్తి దౌర్జన్యం చేసి షెడ్డును ధ్వంసం చేసి, మరో షెడ్డు నిర్మించారని యజమాని పులవర్తి లక్ష్మణస్వామి గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ కే.రాజరెడ్డి చెప్పారు. ఘటనపై యజమాని గుమస్తా వెళ్లి అడుగగా దుర్భాషలాడి, చంపేస్తానని బెదిరించినట్లు, తనను కూడా బాబి చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్‌ఐ తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

భీమవరం అర్బన్: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు గురువారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం డేగాపురం గ్రామానికి చెందిన కొపనాతి కృష్ణమూర్తి (65) గత నాలుగు రోజుల క్రితం వ్యక్తిగత పనుల నిమిత్తం గ్రామం నుంచి భీమవరానికి బైక్‌పై వెళుతున్నాడు. భీమవరం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతనిని చికిత్స నిమిత్తం భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమవరం రూరల్ పోలీసులు చెప్పారు.

బైక్ ఢీకొని బాలుడికి గాయాలు

ఆకివీడు: హైవేపై యూనియన్ బ్యాంక్ సమీపంలో గురువారం రోడ్డు దాటుతున్న ఓ బాలుడిని బైక్ ఢీకొని గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. సిద్ధాపురానికి చెందిన ప్రభాస్ (జెస్సీ) తండ్రి పెరుమాళ్ల ఏసుతో కలిసి రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొంది. బాలుడికి గాయాలు కాగా, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి వెళ్లిపోయాడు. కాగా ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

యర్రా కుటుంబానికి మోషేన్‌రాజు పరామర్శ


నారాయణస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు

ఉండి: ఉప్పులూరు గ్రామానికి చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు యర్రా నారాయణస్వామి ఇటీవలే మరణించారు. ఆయన కుటుంబాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు నవీన్‌తో మట్లాడుతూ తండ్రిలేని లోటు తీర్చలేనిదని ధైర్యంగా ఉండాలని మోషేన్‌రాజు సూచించారు. రాజకీయాల్లో ఎంతోమందికి నారాయణస్వామి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నిమ్మల కేశవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ బాధితుడికి పింఛను అందజేత

ఉండి: ఉణుదుర్రు గ్రామానికి చెందిన కడిమి లాజరు గత 3 నెలలుగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇది గమనించిన గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు అతనికి పింఛన్ కొరకు దరఖాస్తు చేయించగా, నెల రూ.10 వేల పింఛన్ మంజూరైంది. గురువారం గ్రామ సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మీ, ఎంపీటీసీ అల్లూరి మాధవి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జీ సుందర్‌కుమార్ చేతుల మీదుగా గురువారం ఈ పింఛను సొమ్మును బాధితుడికి అందజేశారు. లాజరు సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు అంజి, వలంటీర్లు పాల్గొన్నారు.

166 జీఓ జారీపై వీఆర్వోల హర్షం

ఆకివీడు: గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 ప్రమోషన్ చానల్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 166 జారీ చేయడంపై భీమవరం డివిజన్ వీఆర్వోల సంఘం హర్షం వ్యక్తం చేసింది. స్థానిక వీఆర్వోల కార్యాలయంలో గురువారం డివిజన్ వీఆర్వోల సమావేశం జరిగింది. సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కేడీఎస్ కెనడీ మాట్లాడుతూ వీఆర్వోల పదోన్నతికి జీఓ జారీ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. అదేవిధంగా జీఓ జారీకి కృషి చేసిన రాష్ట్ర వీఆర్వో సంఘ అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ సంఘ కార్యదర్శి పంపన సురేష్, ఉపాధ్యక్షుడు వై.దానయ్య, సంయుక్త కార్యదర్శి నిమ్మల రామాంజనేయులు, మేడపాటి నాగమణి, హనుమంతరావు, మండల కమిటీ అధ్యక్షుడు బందా హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రైల్వే వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం రైల్వే జంక్షన్ స్టేషన్‌లో గురువారం రైల్వే వారోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రైల్వే శాఖ, శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ వానపల్లి చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలకు, ప్రయాణికులకు రైల్వే వారోత్సవాలపై అవగాహన కల్పిస్తామని, కళాశాలల్లో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తామన్నారు. ముగింపు రోజు విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. లయన్స్ క్లబ్ నాయకులు కంతేటి వెంకటరాజు, హౌసింగ్ బోర్డు కాలనీ డెవలప్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు ఎం.సూర్యనారాయణరాజు, కుక్కల బాల, కడలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.